

హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. బంగారు దూడ . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2: బంగారు దూడ

నిర్గమ.32; కీర్తన 78

**ఉద్దేశము**: మన జీవితాలలో మొదటి స్థానం దేవునికి తప్ప మరి దేనికి గాని , ఎవరికి గాని ఇవ్వకూడదు అని బోధించుట.

**ముఖ్యాంశము**: పేపర్ లో ఏదైనా పజిల్ చేసి పంపించి దానికి రావలసిన బహుమనం కోసం మీరు ఎదురుచూస్తున్నారు అనుకోండి. ఎప్పుడు ఆ బహుమతి వస్తుందా అని కొరియర్ కోసం చూస్తుంటారు. కొన్నివారాలు ప్రతిరోజు ఎదురు చూస్తారు. తరువాత అసలు బహుమతి వస్తుందా లేదా అనే అనుమానం కలుగుతుంది, ఇంకా కొన్ని వారాలకు దానిని గురించి ఆశలు వదిలేస్తారు, ఇక రాదు అనే నిర్ణయానికి వస్తారు. ఇశ్రాయేలీయులకు కూడా ఇటువంటి పరిస్థితి ఎదురైంది. దేవుడు గొప్ప మహిమతో, తేజస్సుతో సీనాయి పర్వతం మీదికి దిగి వచ్చినట్లు మనము చూసాము. దేవుడు మోషేను పర్వతం మీదికి రమ్మని పిలువగా మోషే ఇశ్రాయేలీయులను చూసుకునే బాధ్యతను అహరోనుకు అప్పగించి పర్వతము మీదికి వెళ్ళాడు. రోజులు, వారాలు గడుస్తున్నా మోషే పర్వతము దిగి రాలేదు. ఇశ్రాయేలీయులు ఎదురు చూసి చూసి విసిగిపోయారు. మోషేకు ఏమి జరిగిందో వారికి అర్థం కాలేదు.

**అహరోను విగ్రహమును తయారు చేయుట**: మోషే పర్వతముమీద దేవుని సన్నిధిలో 40 పగళ్ళు 40 రాత్రులు గడిపాడు. దేవుడు రెండు రాతి పలకల మీద పది ఆజ్ఞలు తన చేతితో వ్రాశాడు. అంతేకాకుండా ప్రత్యక్షపు గుడారము ఏ విధముగా తయారు చేయాలి అనే విషయం కూడా వివరించాడు. విశ్వాసముతో ఇశ్రాయేలీయులు మోషే కొరకు ఎదురు చూడలేకపోయారు. ఎప్పటివలె సణగడం మొదలుపెట్టారు.

వారు అహరోను దగ్గరకి వచ్చి - "లెమ్ము మా ముందర నడచుటకు ఒక దేవతను మా కొరకు చేయుము. ఐగుప్తులో నుండి మమ్మును రప్పించిన ఆ మోషే అనువాడు ఏమాయనో మాకు తెలియదు" అని చెప్పారు. కొన్ని వారాల క్రిందట దేవుడు తన పది ఆజ్ఞలను మోషే ద్వారా వారికి వివరించాడు. వాటిలో మొదటి ఆజ్ఞ- "నేను తప్ప మరొక దేవుడు మీకుండకూడదు". రెండవది -" మీరు ఎటువంటి విగ్రహములను చేసికొనకూడదు". వారు దేవుని ఆజ్ఞలకు విధేయత చూపుతాము అని మోషేకు చెప్పారు. కాని ఇప్పుడు తమకొరకు ఒక దేవతను చేయుమని అహరోనును అడుగుతున్నారు. వారు తాము ఇచ్చిన మాటను ఎంత త్వరగా మరిచిపోయారు! వారు అంత చెడ్డగా ఎలా మారిపోయారు? ఐగుప్తు చెరలో నుండి విడిపించి, ఎర్ర సముద్రము దాటించి, వారి అవసరాలను అన్నింటినీ తీరుస్తున్న ప్రభువుకు వ్యతిరేకంగా వారు తిరుగుబాటు చేస్తున్నారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని బాగా చదివించి, అన్నీ సమకూర్చి పెద్దవారిని చేసిన తరువాత మీరు అకస్మాత్తుగా వచ్చి నేను మా స్నేహితులతో కలిసి ఉంటాను మీతో నాకు సంబంధం లేదు అని చెప్తే వారికి ఎలా అనిపిస్తుంది! వారు ఎంత బాధ పడతారు. ఇశ్రాయేలీయులను చూచిన దేవునికి బాధతో పాటు కోపం కూడా వచ్చింది.

ఇశ్రాయేలీయులు తమ కొరకు విగ్రహం చేయమని అడిగిన వెంటనే అహరోను వారిని నివారించవలసింది, కాని అహరోను కూడా వారి ఆలోచనకు అంగీకరించాడు. వారు అనేకమంది ఉన్నందున అహరోను వారికి భయపడి ఉండవచ్చు.

అతడు మంచి నాయకుడు కాదు. అహరోను ఇశ్రాయేలీయులతో "మీ భార్యలకు మీ కుమారులకు కుమార్తెలకు చెవుల నున్న బంగారు పోగులను తీసి నా యొద్దకు తెండి" అని చెప్పాడు. ఐగుప్తీయుల దగ్గర వారు దోచుకొనిన బంగారం ఎంతో విస్తారముగా వారి దగ్గర ఉంది. వారందరూ తమ చెవుల నుండి బంగారు పోగులను అహరోను దగ్గరకు తీసుకుని పోయి ఇచ్చారు. అహరోను వాటిని తీసికొని అగ్నిలో కరిగించి, పనిముట్లతో దూడ ఆకారమును పోతపోశాడు. ఆ బంగారం తో వారికి ఒక దూడని తయారుచేశాడు. ఇశ్రాయేలీయులు ఆ దూడను చూచి - "ఓ ఇశ్రాయేలూ,ఐగుప్తు దేశములో నుండి నిన్ను రప్పించిన దేవుడు ఇదే" అని చెప్పారు. దేవుడు తమపట్ల చేసిన కార్యాలు అన్నింటిని చూసిన తరువాత కూడా వారు ఆ విధంగా ప్రవర్తించడం ఎంత భయంకరం! అహరోను ఆ దూడ ఎదుట ఒక బలిపీఠము కట్టించి మరుసటి రోజు ప్రభువుకు పండుగ జరుగుతుంది అని చాటించాడు. వారు ఉదయమున లేచి దహనబలులను సమాధాన బలులను అర్పించారు. తరువాత వారు తినుటకు త్రాగుటకు కూర్చుంది ఆడుటకు మొదలుపెట్టారు.

తాము కోరుకున్నట్లుగానే బంగారు దూడ తమ ముందు ఉండుట వారికి ఎంతో సంతోషాన్ని, ఉత్సాహాన్ని కలిగించి ఉండవచ్చు. వారు దేవుని ఆజ్ఞలను లెక్క చేయలేదు. వారు తమ పాపకార్యముల నుండి బయటకు రాకుండా అలాగే కొనసాగాలి అని నిశ్చయించుకున్నారు.

**దేవుడు మోషేతో మాటలాడుట** : మోషే ఇంకను పర్వతముపై దేవుని సన్నిధి లోనే ఉన్నాడు. క్రింద జరుగుతున్న విషయాలేమీ మోషేకు తెలియదు కాని ప్రభువు సమస్తము ఎరిగియున్నాడు. అప్పుడు దేవుడు క్రింద ఇశ్రాయేలీయులు చేస్తున్న పనులన్నింటిని గురించి మోషేకు వివరించాడు. వారిపై తన కోపము మండుతుంది అని మోషేతో చెప్పా-డు. ఐగుప్తులో దేవుడు వారికి చేసిన గొప్ప కార్యములు ఆశ్చర్యకార్యములను ఇశ్రాయేలీయులు మరిచిపోయి కృతజ్ఞత లేనివారుగా ఉండి తమ క్రియల చేత దేవునికి కోపము పుట్టించారు అని బైబిల్ లో వ్రాయబడింది(కీర్తన 106 :19-23). ఇశ్రాయేలీయులు లోబడ నొల్లని ప్రజలు గనుక వారిని కాల్చి వేస్తాను అని ప్రభువు మోషేతో చెప్పాడు. అప్పుడు మోషే వారిని చంపవద్దని ప్రభువును బ్రతిమాలాడు. దేవుని సేవకులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులను గుర్తు చేసుకొనుమని బ్రతిమాలాడు. ఆకాశ నక్షత్రముల వలె వారి సంతానమును విస్తరింపచేసి కనాను దేశమును స్వా-స్థ్యముగా ఇస్తాను అని ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్దానాన్ని గుర్తు చేసుకొనుమని వేడుకున్నాడు. మోషే మనవిని దేవుడు అంగీకరించి తన కోపమును మానుకుని వారిని నాశనం చేయలేదు. కానీ వారు చేసిన పాపమునకు శిక్ష అనుభవించకుండా వారు తప్పించుకోలేరు.

**మోషే కోపగించుకొనుట**: మోషే శాసనములు గల రెండు పలకలను చేత పట్టుకుని కొండ దిగి వచ్చాడు. అప్పుడు యెహోషువ మోషేను కలుసుకున్నాడు. యెహోషువ కొండ దగ్గర మోషే కోసం ఎదురు చూస్తూ ఉండి ఉండవచ్చు. వారు దిగుతున్నప్పుడు పెద్ద కేకలు వారికి వినిపించాయి. అది యుద్ధధ్వని అని యెహోషువ అన్నాడు, కానీ అది సంగీత ధ్వని అని మోషే చెప్పాడు. వారు పాళెమునకు సమీపించగానే జరుగుతున్న విషయాలు తెలిశాయి. బంగారు దూడ, దాని చుట్టూ సంతోషంతో నాట్యమాడుతున్న ఇశ్రాయేలీయులను చూశారు. వారి చెడుతనము అవిధేయత చూచి మోషే కోపం మండిపోయింది. అతడు కొండ దిగువకు దిగివచ్చి దేవుని ఆజ్ఞలు వ్రాయబడిన రెండు రాతి పలకలను పడవేసి వాటిని పగులగొట్టాడు. తమ దేవుని మరిచిపోయి, ఆయన మాటలను లక్ష్యపెట్టక విగ్రహాలను చేసుకుని పూజించడం ఎంత గొప్ప పాపం!

**శిక్ష**: మోషే ఇశ్రాయేలీయులు చేసికొనిన బంగారు దూడ ను తీసికొని అగ్నితో కాల్చి పొడిచేసి నీళ్ల మీద చల్లి ఇశ్రాయే-లీయుల చేత త్రాగించాడు. దేవుడు మోషేకు తోడై ఉన్నాడు కనుక అతడు ఇశ్రాయేలీయులకు భయపడలేదు. అతడు మంచి నాయకుడు. తాము పూజించిన విగ్రహాన్ని వారు నీటి వలె త్రాగుతున్నారు, ఎంత భయంకరం! వారు చే-సిన భయంకరమైన పాపమునకు వారు తప్పక శిక్ష అనుభవించాలి. వారు పూజించిన విగ్రహము ఎంత వ్యర్థమైనది అని వారు తెలుసు కొనులాగున మోషే ఆ విధముగా చేసి ఉండవచ్చు. ఆ విగ్రహములు వారికి ఏ విధముగా కూడా సహాయము చేయలేవు. అప్పుడు మోషే అహరోనును - "నీవు ఈ ప్రజల మీదికి ఈ గొప్ప పాపము రప్పించునట్లు వారు నిన్ను ఏమి చేశారు?""అని అడిగాడు. అప్పుడు అహరోను మోషేకు కుంటి సాకులు చెప్పసాగాడు. ఈ ప్రజలు దుర్మార్గులు కనుక తమకొరకు విగ్రహము చేయమని అడిగినప్పుడు వారి మాటలు వినవలసి వచ్చింది అని చెప్పాడు. అహరోను ఆ సంఘటనలో తన తప్పు ఎంతమాత్రం లేదు అని, నింద అంతా ఇశ్రాయేలీయుల మీద నెట్టి వేశాడు. తనపై కోపము తెచ్చుకొనవలదు అని మోషేకు చెప్పాడు. తన పొరపాటును ఒప్పుకోవడానికి అహరోను ఏ మాత్రము ఇష్టపడలేదు. ప్రజలు విచ్చలవిడిగా పెరుగుట చూచి మోషే పాళెము యొక్క ద్వారము దగ్గర నిలుచుండి - "ప్రభువు పక్షమున ఉన్నవారందరు నా యొద్దకు రండి" అని చెప్పాడు. అప్పుడు ఆ బంగారు దూడను పూజించని వారు అనే-కులు మోషే దగ్గరకు వచ్చారు. మోషే వారితో "మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమున కట్టుకుని పాళెములో ద్వారమునుండి ద్వారమునకు వెళ్ళుచు ప్రతివాడు తన సహోదరుని, ప్రతివాడు తన చెలికానిని ప్రత్తివాడు తన పొరు-గువానిని చంపవలెను అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు" అని చెప్పాడు. ఆ రోజు తాము చేసిన పాపమునకు శిక్షగా ప్రజలలో సుమారు మూడు వేల మంది చనిపోయారు.

**మోషే ప్రజల కొరకు ప్రార్థించుట**: మోషే ఇశ్రాయేలీయులతో -"మీరు గొప్ప పాపము చేసితిరి గనుక ప్రభువు వద్ద-కు కొండ ఎక్కి వెళ్లెదను. ఒకవేళ మీ పాపమునకు ప్రాయశ్చిత్తము చేయగలనేమో" అని చెప్పాడు. అప్పుడు దేవుడు మోషేతో నీవు ఇశ్రాయేలీయులను తీసికొని వాగ్దాన దేశమునకు వెళ్లమని చెప్పాడు. దేవుడు వారితో రాను అని కూడా చెప్పాడు. మోషే ఎంతగానో బాధతో, నిరాశతో నిండిపోయాడు. అటువంటి అవిధేయులైన ప్రజలకు నాయకుడిగా


ఉండడం మోషేకు ఎంతో కష్టంగా అనిపించింది. మోషే దేవుని సన్నిధిలో ఇశ్రాయేలీయుల కొరకు ఎంతో భారముతో ప్రార్థించగా దేవుడు దయతో ఆ ప్రార్ధన అంగీకరించాడు. దేవుడు వారిని నాశనము చేయకపోయినా వాగ్దాన భూమికి వారు చేసిన ప్రయాణములో చాలా తెగుళ్లు ఎదుర్కొనవలసి వచ్చింది. వారు చేసిన చెడ్డ పనులకు శిక్షను అనుభవించ-వలసి వచ్చింది. తరువాత ప్రభువు మరలా రెండు రాతి పలకల మీద పది ఆజ్ఞలు రాసి మోషే చేతికి ఇచ్చాడు. మోషే రెండవ సారి కొండ మీదకు వెళ్ళి దేవుని తో మాట్లాడి తిరిగి వచ్చేవరకు ఇశ్రాయేలీయులు ఎదురుచూస్తూ ఉన్నారు. మోషే వారి దగ్గరకు వచ్చినప్పుడు అతని ముఖ చర్మము ప్రకాశించినందువలన అహరోను, ఇశ్రాయేలీయులు మోషే దగ్గరకు వెళ్లడానికి భయపడ్డారు. మోషే దేవుని సన్నిధిలో ఉన్నందువలన అతని ముఖం ప్రకాశించింది.

**సందేశము**: ఈరోజు ఒక బాధాకరమైన కథను మనము చూశాము. తమ యెడల ఎంతో ప్రేమ చూపి వాగ్దాన భూమికి నడిపిస్తున్న దేవుని మరచి ఇశ్రాయేలీయులు అంత త్వరగా ఎలా మారిపో గలిగారు? వారు బంగారు దూడను పూజించుట చూచి దేవునికి చాలా కోపం కలిగింది. మోషే ఇశ్రాయేలీయులను క్షమించమని దేవునికి ప్రార్థించకపోతే దేవుడు వారిని తప్పక నాశనం చేసి ఉండేవాడు.

**అన్వయింపు**: మనము ఇశ్రాయేలీయుల వలె బంగారు దూడను పూజింపక పోయినప్పటికి దేవుని ఆజ్ఞను చాలా సులభముగా అతిక్రమిస్తుంటాము. మన స్నేహితులకోసం, అలవాట్ల కోసం, చదువుల కోసం దేవుని నిర్లక్ష్యం చేస్తూ ఉంటాము. చాలా సమయం గేమ్స్,కంప్యూటర్ గేమ్స్ ఆడుతూ దేవునికి కొంచెం సమయం కూడా ఇవ్వలేము. ఇవి మన జీవితాలలో విగ్రహాలుగా మారిపోతాయి. అలా చేసినప్పుడు దేవుడు తప్పక శిక్షిస్తాడు. మన మందరము దేవునికి వ్యతిరేకముగా పాపము చేసిన వారమే, శిక్ష పొందవలసినవారమే. కానీ మనము ఎటువంటి పాపము లేని ప్రభువైన యేసు దగ్గరకు రావాలి. ఆయన మన పాపములు క్షమించి అన్ని విషయములలో తనను పోలి నడుచుకొనునట్లు సహాయము చేస్తాడు. యేసు నందు విశ్వాసము ఉంచినట్లయితే దేవుని యొక్క ఉగ్రతనుండి, శిక్ష నుండి మనము తప్పించుకొన గలము.

**కంఠత వాక్యము**: ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవు-చున్నారు. (రోమా 3:23)

# బంగారు దూడ



చిన్న పలకలను కత్తిరించండి మరియు ముక్కలుగా ముక్కలు చేయండి. ఇక్కడ అతికించండి.

మోషే బంగారు దూడను చూసిన కోపంతో ఆజ్ఞలు గల పలకలను పగులగొట్టాడు

నిర్గమ 32


**పది**

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
2. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.
3. నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు.
4. విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము.

**ఆజ్ఞలు**

5. నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము.
6. నరహత్య చేయకూడదు.
7. వ్యభిచరింపకూడదు.
8. దొంగిలకూడదు.
9. నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.
10. నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు.

# బంగారు దూడ




మోషే బంగారు దూడను చూసిన కోపంతో ఆజ్ఞలు గల పలకలను పగులగొట్టాడు

నిర్గమ 32

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| భి | భ | ఢ | త | భ | ఘ | య | శ | ఆ | నా | భి | ఋ | య | ఘ | ఋ |
| ఆ | భ | య | రం | ఢ | భ | భి | భ | ఛ | శ | శ | భి | ఏ | య | భ |
| భ | ఢ | ఢ | వి | శ్వ | స | నీ | య | త | న | ఛ | ర | ఏ | శ | ఋ |
| ఏ | ర | ఘ | ఏ | భ | శ | త | భ | ఋ | ము | ఢ | భి | భ | శ | శ |
| ఛ | భి | భ | చె | వి | పో | గు | లు | శ | ర | భ | శ | ఢ | ర | భ |
| భి | ఋ | ప | ప | తం | డ్రు | లు | ఘ | ఛ | భి | ఘ | ఋ | ఢ | ఋ | శ |
| ర | ఛ | శ | రి | ఏ | య | త | ఛ | త | ర | ఘ | భ | య | త | ఋ |
| ఘ | ఋ | భ | శు | ఏ | శ | త్రు | వు | లు | వి | డు | ద | ల | త | త |
| తి | ప | శ | ద్ధ | ఏ | ఢ | క్ష | య | ఘ | శి | క్ష | శ | శ | య | ఘ |
| రు | ఆ | శ | స్థ | ప | వి | మ | ప | ఛ | భ | ఢ | ఋ | ఘ | భి | య |
| గు | ఛ | ఛ | ల | మొం | మో | ఛ | ఘ | ఆ | ర | పి | శ | ప | ఋ | ర |
| బా | త | ర | ము | డి | చ | ఛ | దూ | ఏ | శ | ల్ల | భి | ప | య | ఋ |
| టు | శ | ఘ | భి | త | న | ప | త | శ | ర | లు | భి | భ | భి | త |
| య | ఛ | ఘ | భ | నం | శ | ర | ఋ | ప | శ | ర | ఋ | భ | ఆ | శ |
| త | శ | భ | ఏ | ఏ | ర | ఆ | ఆ | భ | ప | త | ఢ | భి | శ | ఛ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. చెవిపోగులు
2. దూత
3. పరిశుద్ధ స్థలము
4. తరం
5. పిల్లలు
6. తండ్రులు
7. శత్రువులు
8. తిరుగుబాటు
9. విశ్వసనీయత
10. మొండితనం
11. విమోచన
12. విడుదల
13. శిక్ష
14. క్షమ
15. నాశనము